# పల్లేర్లు మొలిచిన భూములు పచ్చబడ్డయ్

- భంగపడ్డ తెలంగాణను బాగు చేస్తున్న మహనీయుడు సీఎం కేసీఆర్
- అభివృద్ధికి అడ్డుపడుతున్న కాంగ్రెస్, బీజేపీకి గుణపాఠం చెప్పాలి
- బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు


రాయపర్తిలో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీలో మంత్రి ఎర్రబెల్లి

రాయపర్తి, నవంబర్ 8 : సమైక్య పాలనలో అన్నిరంగాల్లో అభివృద్ధికి నోచుకోక భంగపడ్డ తెలంగాణను ఉద్యమ నేత, సీఎం కేసీఆర్ అభివృద్ధి చేస్తున్నారని, ఒకప్పుడు పల్లేర్లు మొలిచిన బీడు భూములు నేడు పచ్చబడుతున్నాయని బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని రాగన్నగూడెం, గణేశ్‌కుంట తండ, జేతురాంతండ, జింకురాంతండ, కేశవాపురం, ఎర్రకుంట తండ, కొలన్‌పల్లి, జయరాంతండ(కే), పోతిరెడ్డిపల్లి, వాంకుడోత్‌తండ, కిష్టాపురం, పన్యానాయక్ తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత రాగన్నగూడెంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ శ్రేణులతో కలసి ఇంటింటికీ వెళ్లి కారు గుర్తులకు ఓట్లు వేయాల్సిందిగా ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం కాంగ్రెస్, బీజేపీ పార్టీల ఆరు దశాబ్దాల పాలనలో తెలంగాణ ప్రాంతం నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఇక్కడి వనరులను దోచుకోవడమే తప్ప ఈ ప్రాంత అభివృద్ధిపై దృష్టి సారించలేదన్నారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంతో బీడు భూములు సస్యశ్యామలమయ్యాయని ఎర్రబెల్లి వివరించారు. దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసున్నారని తెలిపారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీత గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**పాలకుర్తిలో ప్రతిపక్షాలను పాతరబెట్టాలే..**

ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సహకరించకుండా తెలంగాణ ఉద్యమకారులు, ప్రజలను అరవై ఏండ్ల పాటు గోస పెట్టిన ప్రతిపక్ష పార్టీలను ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా పాతరబెట్టాలని మంత్రి ఎర్రబెల్లి కోరారు. కాంగ్రెస్ వైఖరి మూలంగానే నాడు తెలంగాణ ఉద్యమంలో 1200 మంది అమరులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు రావడంతో మాయమాటలు చెబుతూ ప్రజలను మోసగించేందుకు వస్తున్న కాంగ్రెస్, బీజేపీ నేతలకు గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు.


ఎర్రబెల్లికి సద్ది తినిపిస్తున్న మహిళా రైతు

**రాయపర్తి మండలమే స్వస్థలం..**

నలభై ఏళ్ల తన రాజకీయ ప్రస్థానంలో తనకు తోడు నీడలా ఉంటున్న రాయపర్తి మండలమే తన స్వస్థలంగా చెప్పుకుంటున్నానని మంత్రి ఎర్రబెల్లి చెప్పారు. తనకు జన్మనిచ్చిన పర్వతగిరి మండలం కంటే రాయపర్తి మండలమే తనకు కష్టసుఖాల్లో కాపాడిందని గుర్తు చేసుకున్నారు. డబ్బు సంచులతో వచ్చి ప్రజలను, నాయకులను అంగట్లో గొర్రెల్లా కొనుగోలు చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్న మోసకారుల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ప్రజలు ఈ ఎన్నికల్లో మరోమారు తనను ఆశీర్వదించి ఘన విజయం అందిస్తే పాలకుర్తి నియోజక వర్గ అభివృద్ధికి మరింతగా కృషి చేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలుపుతానని తెలిపారు.

**ఎర్రబెల్లికి పలువురు విరాళం**

మండలంలోని రాగన్నగూడేనికి చెందిన కత్తి క్రాంతి తాను దాచుకున్న రూ.116ను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఎన్నికల ఖర్చుల నిమిత్తం విరాళంగా అందజేశారు. అనంతరం జేతురాం తండాలో ప్రచార నిమిత్తం వస్తున్న ఎర్రబెల్లి వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్తున్న దళిత మహిళా రైతుతో మాట్లాడారు. దీంతో తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ తన సద్దిబువ్వను మంత్రి ఎర్రబెల్లికి తినిపించింది. తండాల్లో నిర్వహించిన ప్రచారంలో మంత్రి ఎర్రబెల్లి గిరిజన మహిళలతో కలిసి నృత్యాలు చేశారు. ఒగ్గు డోలుతోపాటు డప్పు కళాకారులు, కోలాట బృందాల ఆటపాటలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లోచేరారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్ల సుధీర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, మండల ఎన్నికల ఇన్‌చార్జి గుడిపూడి గోపాల్‌రావు, నాయకులు పూస మధు, మునావత్ సుజాత, కంది ప్రభాకర్, నేతావత్ కిషన్‌నాయక్, గుగులోత్ సుందర్‌నాయక్, బానోత్ శ్వేత సుభాష్‌నాయక్, చిలుముల్ల ఎల్లమ్మ యాకయ్య, మొలుగూరి పున్నమయ్య, గుగులోత్ బీకోజీనాయక్, పెండ్లి రజనీ సుధాకర్‌రెడ్డి, ఆలకుంట్ల రాజేందర్, చిట్యాల వెంకటేశ్వర్లు, తోట నర్సింగం, లావుడ్యా చిరంజీవి, సూదుల దేవేందర్‌రావు, వేముల రమేశ్, కుందూరు రమేశ్‌రెడ్డి, మండల శ్రీధర్, మహ్మద్ అన్వర్ పాల్గొన్నారు.


రాజవరంలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న కడియం శ్రీహరి

# కాంగ్రెస్, బీజేపీని నమ్మొద్దు

- అభివృద్ధిని అడ్డుకుంటున్న విపక్షాలకు గుణపాఠం చెప్పాలి
- బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

చిల్పూరు, నవంబర్ 8 : ఎన్నికలు రావడంతో ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేసేందుకు వస్తున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మొద్దని, అభివృద్ధికి కేరాఫ్ అయిన బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి కోరారు. బుధవారం మండలంలోని శ్రీపతిపల్లి, లింగంపల్లి, కొండాపూర్, మల్కాపూర్, వెంకటాద్రిపేట, వెంకటేశ్వరపల్లె, తీగలతండా,రాజవరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు కడియం శ్రీహరికి ఘన స్వాగతం పలికారు. మహిళలు బతుకమ్మలతో ర్యాలీ వచ్చి కడియంకు వీర తిలకం దిద్దారు. ఈ సందర్భంగా నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశాల్లో శ్రీహరి మాట్లాడారు. ఈ ఎన్నికల్లో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు సీఎం కేసీఆర్ అవకాశం కల్పించారని తెలిపారు. ప్రజలు నిండుమనసుతో అశీర్వదిస్తే నిజాయితీగా, అవినీతికి తావులేకుండా ప్రజాసేవ చేస్తానన్నారు. గతంలో ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా, డిప్యూటీ సీఎంగా ప్రజలకు సేవలందించానని తెలిపారు. రాజకీయాలను ప్రజాసేవకు వినియోగాగించాను తప్ప ఏనాడు నియోజకవర్గ ప్రజలకు తలవంపులు తెచ్చే పని చేయలేదని  వివరించారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చి వ్యవసాయాన్ని పండుగలా మార్చారని తెలిపారు. రైతుబంధు,రైతుబీమా అమలు చేయడంతోపాటు వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నారని శ్రీహరి తెలిపారు. మళ్లీ అధికారంలోకి రాగానే తెల్లరేషన్ కార్డున్న వారికి కేసీఆర్ బీమా పథకం అమలు చేసి ప్రతి ఇంటికి రూ.5 లక్షల బీమా అమలు చేస్తామన్నారు. కేసీఆర్ ఆరోగ్య రక్ష పథకంలో వైద్యానికి రూ.15 లక్షలు, అన్నపూర్ణ పథకంలో సన్నబియ్యం, సౌభాగ్యలక్ష్మి పథకంలో అర్హులైన పేద మహిళలకు నెలకు రూ. 3 వేలు, వంట గ్యాస్ సిలిండర్ రూ.400కు అందిస్తామన్నారు. రైతుబంధు పథకంలో ఎకరాకు ఏటా రూ.16 వేలు, అగ్రవర్ణ పేదల పిల్లలకు గురుకులాలు, మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు నిర్మించేలా కృషి చేసేందుకు ఎన్నికల మ్యానిఫెస్టోను సీఎం కేసీఆర్ రూపొందించారని తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు గుణపాఠం చెప్పి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు**

కొండాపూర్‌లో కాంగ్రెస్, బీజేపీ నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గాలి ప్రవీణ్, సర్పంచ్ లోడెం రజితారవీందర్, ఎంపీటీసీ మారబోయిన ఐల్లమ్మ–ఎల్లయ్య ఆధ్వర్యంలో బీజేపీ, కాంగ్రెస్ నుంచి 15 మంది కార్యకర్తలు కడియం శ్రీహరి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెళ్లి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూక్య రమేశ్‌నాయక్, ఎంపీపీ బొమ్మిశెట్టి సరితాబాలరాజు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, నియోజవర్గ ఆఫీస్ ఇన్‌చార్జ ఆకుల కుమార్, సొసైటీ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ జనగామ యాదగిరి, వైస్ ఎంపీపీ సరితానర్సింహులు, నియోజకవర్గ కోఆర్డినేటర్ పోల్లెపల్లి రంజిత్‌రెడ్డి, కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి,జాతీయ చేనేత సెల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దామోదార్, నియోజవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రంగు రమేశ్, నాయకులు ఇల్లందుల సుదర్శన్, గడ్డమీది వెంకటస్వామి, మార్కెట్ డైరెక్టర్లు బత్తుల రాజన్‌బాబు, చల్లారపు శ్యామ్‌సుందర్‌రెడ్డి, రంగు హరీశ్, దేవస్థాన డైరెక్టర్లు, కుంచాల సంపత్‌రాజ్, పోషయ్య, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వేల్పుల గట్టయ్య, గౌడ సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి జగన్నాథం, బీఆర్ఎస్ నాయకులు బొమ్మిశెట్టి బాలరాజు, పొన్నం శ్రీనివాస్, ఎండీ షకీల్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కేశిరెడ్డి ప్రత్యూషమనోజ్‌రెడ్డి, ఎద్దునూరి రవీందర్, లోడెం రజితారవీందర్, కొంగరి రవి, కందుల రఘుపతి, తోకల దివాకర్‌రెడ్డి, లక్ష్మీఠాకూర్, మారెపల్లి తిరుమలాకృష్ణామోహన్‌రెడ్డి, ఎంపీటీసీలు మారబోయిన ఐల్లమ్మ–ఎల్లయ్య, మునిపల్లి సుధాకర్, మారెపల్లి లలితాదేవిశ్యామ్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పల్లపు శ్రీనివాస్, రచ్చ రవీందర్, గాలి ప్రవీణ్, వెన్నం మాధవరెడ్డి, జయపాల్‌రెడ్డి, తోకల గోపాల్‌రెడ్డి, తీగల సాంబరాజు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

జనగామ చౌరస్తా, నవంబర్ 8 : ఎన్నికల విధులు అప్రమత్తంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో ఎన్నికల నోడల్ అధికారులు, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బందికి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ (ఈవీఎం), సీయూ, బీయూ, వీవీ ప్యాట్ల నిర్వహణ, అవగాహన కార్యక్రమంపై మాస్టర్ ట్రెయినర్స్‌చే జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో శాసన సభ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి పనిని సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడడానికి నియోజకవర్గాల వారిగా నోడల్ అధికారులు, ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ఇప్పటికే పలుమార్లు శిక్షణనిచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారి సుహాసిని, నోడల్ అధికారులు ఇస్మాయిల్, వినోద్ కుమార్, రంగాచారి, అనిల్ కుమార్, మొగులప్ప, కొండల్‌రెడ్డి, చంద్రశేఖర్, డాక్టర్ ప్రశాంత్, రాజేందర్‌రెడ్డి, కలెక్టరేట్ ఏవో రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి, యువత మద్దతు బీఆర్ఎస్‌కే..

**బీఆర్ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్లు మేడారపు సుధాకర్, రావుల తిరుమల్‌రెడ్డి**


మాట్లాడుతున్న మేడారపు సుధాకర్, రావుల తిరుమల్‌రెడ్డి

జనగామ, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ) : జిల్లాలోని పాలకుర్తి, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా విద్యార్థి, యువతను కూడగట్టేందుకు పెద్దఎత్తున ప్రచారం చేయనున్నట్లు బీఆర్ఎస్వీ జిల్లా కో–ఆర్డినేటర్లు డాక్టర్ మేడారపు సుధాకర్, రావుల తిరుమల్ రెడ్డి తెలిపారు. బుధవారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంతోపాటు జిల్లా సాధన పోరాటంలో విద్యార్థుల పాత్రను సీఎం కేసీఆర్ గుర్తించి జనగామను జిల్లాగా చేయడంతో పాటు, మెడికల్ కాలేజీ ఇచ్చారని గుర్తుచేశారు. జిల్లా ప్రజల ఆకాంక్షను సీఎం కేసీఆర్ నెరవేర్చారని, మెడికల్ కళాశాల ఇవ్వడం ద్వారా ప్రజలకు వైద్యాన్ని చేరువ చేశారని వివరించారు. పేద విద్యార్థులకు విద్యను అందించడానికి రాష్ట్ర వ్యాప్తంగా వందల్లో ఉన్న గురుకులాలను వేల కొద్దీ పెంచిన కేసీఆర్‌కు అన్నివర్గాలు మద్దతు ఇస్తున్నాయని చెప్పారు. బీఆర్ఎస్ పాలకుర్తి అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ అభ్యర్థి ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గెలుపు కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని తెలిపారు. బీఆర్ఎస్వీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మూడు నియోజకవర్గాల్లో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి జేఏసీతో కలిసి ఊరూరా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తామని వెల్లడిచారు. విద్యార్థి సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని వారు విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్వీ జిల్లా, నియోజకవర్గ నాయకులు బండ మణిదీప్‌రెడ్డి, గిలకత్తుల సోమశేఖర్‌గౌడ్, మబ్బు ఉదయ్, మేడిపల్లి రంజిత్, పాముకుంట్ల జయదీప్, మురళి, జోగు కృష్ణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంధ కళాకారుడికి విద్యార్థుల ఆర్థిక సాయం

దేవరుప్పుల, నవంబర్ 8 :  మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం పాలకుర్తి మండలానికి చెందిన అంధ కళాకారుడు శంకరాచారి క్యాషియో ప్రదర్శన, పాటలు, ఫ్లూట్‌తో పాటలు పాడి విద్యార్థులను అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రభాకర్ మాట్లాడుతూ శంకరాచారి అంధుడు అయినప్పటికీ అతని ప్రతిభకు అది అడ్డురాలేదన్నారు. ఇలాంటి వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. స్పందించిన పాఠశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థి విభాగం డబ్బులు పోగు చేసి అతనికి ఆర్థిక సాయం అందించారు. సామాజిక సేవలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కరుణాకర్, పాఠశాల అధ్యాపక బృందం ఉన్నారు.

## ‘దేశభక్తి అలవర్చేందుకే బాల సంస్కార్’

పాలకుర్తి, నవంబర్ 8 : దేశభక్తి అలవర్చేందుకే బాల సంస్కార్ కేంద్రాలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తరించినట్లు గ్లోబల్ ఫౌండేషన్ జిల్లా ఇన్‌చార్జి పుస్కూరి సోమేశ్వర్‌రావు తెలిపారు. బుధవారం మండలంలో పాలకుర్తి, బమ్మెర, గూడూరు, మల్లంపల్లి, వల్మిడి మంచుప్పుల కేంద్రాలను ఆయన సందర్శించారు. అనంతరం తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించే విధంగా చదువుతో కూడిన సంస్కారంతోనే దేశ నిర్మాణం ఏర్పడుతుందన్నారు.